# సబ్బండ వర్గాలు బీఆర్ఎస్ వెంటే

- ఆలేరులో భారీ మెజార్టీతో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు ఖాయం
- గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్19 : అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఆలేరులో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలు హర్షిస్తున్నారని పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అన్ని కులవృత్తులను ప్రోత్సహించడంతోపాటు సకల జనులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొంగ వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈసారి మ్యానిఫెస్టోలో పొందుపర్చిన వాగ్దానాలను కూడా కేసీఆర్ నెరవేరుస్తారనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతుందన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అజీమొద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ కోరె బీరప్ప, కురుమ సంఘం అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, శంకర్, పరశురాములు, మోహన్, సుదర్శన్ పాల్గొన్నారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయం : రాంనర్సయ్య



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రాంనర్సయ్య

ఆలేరు రూరల్, అక్టోబర్ 19 : కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయమని బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని శారాజీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు. ఆలేరులో మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆడెపు ఆంజనేయులు, దూడల ఎల్లయ్య, భిక్షపతి, కుమార్, రవి, మల్లేశం, మల్లయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. ఇక పార్టీలో చేరడమే తరువాయి. జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009 వరకు అప్పటి టీఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన వివిధ సమీకరణాల నేపథ్యంలో పలు పార్టీలు మారుతూ వచ్చారు. తాజాగా సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

**కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ..**

బీఆర్ఎస్‌లోకి జిట్టా చేరికతో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బతగలనున్నది. ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆయన ఆ పార్టీ తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. మూడు నెలల క్రితం కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో అక్కడ ఖాళీ భర్తీ చేయడానికి జిట్టా కాంగ్రెస్‌లో చేరారు. కానీ తీరా కుంభం సొంతగూటికి రాగానే బాలకష్ణారెడ్డికి టికెట్ దక్కని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అసంతృప్తి వ్యక్తం చేసిన జిట్టా బీఆర్ఎస్ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. భువనగిరి నియోజకవర్గంలో జిట్టా బాలకృష్ణారెడ్డికి పట్టుంది. తనకంటూ ఓ ప్రత్యేక కేడర్ ఉంది. 2014 ఇండిపెండెంట్‌గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. జిట్టా చేరికతో బీఆర్ఎస్ మరింత బలపడనుంది. ఎన్నికల్లో సునాయాస విజయం దక్కడంతోపాటు భారీ మెజార్టీ సాధించనున్నది.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

## బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరు, అకోబర్ 19 : ఆలేరులో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్ అన్నారు. గురువారం నియోజకవర్గ సెక్రటరీ జనరల్ వస్పరి శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్డు యువజన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. వార్డు యూత్ అధ్యక్షుడు కొదిమల ఏలేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, ఆత్మ చైర్మన్ జల్లి నర్సింహులు, పట్టణ యూత్ అధ్యక్షుడు పూల శ్రావణ్, మైనార్టీ విభాగం పట్టణాధ్యక్షుడు షాబొద్దీన్, గొంగిడి యువసేన అధ్యక్షుడు జూకంటి వెంకటేశ్, దయ్యాల సంపత్, యాకన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

## కాంగ్రెస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం, అక్టోబర్19 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు నియోజవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దేశంలోనే అత్యధికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యమని, సీఎం కుర్చీల కోసం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు నిరుత్సాహం చెందకుండా ఐకమత్యంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ గుర్రాల లక్ష్మారెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, చంద్రమౌళి, శ్రీకాంత్‌గౌడ్, ఉపేందర్, ఈశ్వర్‌గౌడ్, రామకృష్ణ, పాపిరెడ్డి, పాచ్యానాయక్, రాజన్‌నాయక్ పాల్గొన్నారు.






యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న ఉదయచందర్‌రెడ్డి

## యువకులంతా బీఆర్ఎస్ వైపే

- ఆ పార్టీ జిల్లా నాయకుడు చామల ఉదయచందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్19 : యువకులంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చామల ఉదయచందర్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వెల్లండించారు. గురువారం యాదగిరిగుట్టలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నోట్ల కట్టలు మోసే బ్రోకర్లకు కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తీరు నచ్చకనే పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ యువకులను తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కనీసం యువతను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం చంద్రబాబు చేతిలోకి వెళ్తుందని పేర్కొన్నారు. దసరా అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ ఎత్తున యువత బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో బీఆర్ఎస్ ముందువరుసలో నిలిచిందన్నారు. ప్రతి తల్లికి అసరా పింఛన్ అందజేసి సీఎం కేసీఆర్ వారికి పెద్దకుమారుడిగా మారారని తెలిపారు. యాదగిరిగుట్ట ఆలయాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. త్వరలో యాదగిరిగుట్టలో 2 వేల మంది యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కూరెళ్ల నరేశ్‌గౌడ్, శివరాత్రి నరేశ్ పాల్గొన్నారు.



మోటకొండూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఇంటింటికీ పథకాలను వివరిస్తూ..

- మోటకొండూరులో బీఆర్ఎస్ ప్రచారం

మోటకొండూర్, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం మోటకొండూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. గురువారం ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పథకాలను ఎవరూ మరువొద్దని, వాటిని దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుధీర్, మండల కో ఆప్షన్ సభ్యుడు బురాన్, నాయకులు నర్సింహులుయాదవ్, ఎగ్గిడి కృష్ణ, బొట్ల శ్రీనివాస్, జివిలికపల్లి వెంకటేశ్, మల్గ గౌరయ్య, కొల్లూరి మల్లేశ్, మెహన్, మధు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**షాపు అమ్మబడును**
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**CHANGE OF NAME**
I MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL H.NO.5-4-39/A, PYARASABAGH NALGONDA TOWN & DIST. IN MY PASSPORT NO: L5558248 MY SURNAME AND FATHER SURNAME TYPOGRPHICAL MISTAKENLY MENTIONED AS MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL. MY CORRECT NAME IS MOHD KHALEEL UR RAHAMAN S/O.MOHD AFZAL AND HENCEFORTH I SHALL BE CALLED AS MOHD KHALEEL UR RAHAMAN FOR ALL PURPOSES.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |